

# ANAKAPALLI DISTRICT POLICE

# NEWSPAPER CLIPPINGS DT.03.04.2023

## Cops suspect class 9 girl died by suicide

TIMES NEWS NETWORK

**Visakhapatnam:** The suspicious death of a class 9 girl student, Appili Chinnari alias Chittemma, who was found dead in a canal near Chodyam village under Golugonda mandal of Anakapalle district, could be a suicide.

The 14-year-old Chinnari was a native of D Kotturu village and a student of Kasturba Gandhi Balika Vidyala at Addasaram under Rolugunta mandal. The girl's mother died a decade ago and she was supported by her uncle, a native of Addasaram village.

Without informing the teachers of the school, the girl had gone to her hometown to meet her father Veerababu on March 27. The father-daughter duo attended the local deity festival the same evening. The next day she took Rs150 from her father and decided to return to school, but she was found dead in the water body near Chodyam village under Golugonda mandal on March 28 evening.


"Our preliminary investigation has found that the girl died by suicide and further investigation is underway to establish the reasons for the suicide," said Rolugunta police.

సాక్షి

# ‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఐ లక్ష్మీనారాయణ



విద్యార్థులు పరీక్ష రాసేందుకు సిద్ధం చేసిన బెంచీలు

**మాడుగుల రూరల్:** పది పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ఎంఈవో బి. దేముడమ్మ ఆదివారం తెలిపారు. మండలంలో తాటిపర్తి టీడబ్ల్యుఏహెచ్ స్కూలు, మాడుగుల ఆర్సీఎం పాఠశాల, మాడుగుల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ఒమ్మలి జిల్లా పరిషత్ హైస్కూలు, కేజేపురం జిల్లా పరిషత్ హైస్కూళ్లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 733 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు.

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్**

**నాతవరం:** పదిపరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని నాతవరం ఎస్ఐ డి. లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాతవరం హైస్కూల్లో 320 మంది, డి.యర్రవరం హైస్కూల్లో 246 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

**చీడికాడ మండలంలో..**

**చీడికాడ:** మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ఎంఈవో బి. గంగరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతు మండలంలో కోనాం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, మంచాల మోడల్ స్కూలు, చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 555 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కోనాం కేంద్రంలో తొలిసారి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో వుంటుందన్నారు.

**రోలుగుంటలో..**

**రోలుగుంట:** పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ఎంఈవో సాయిశైలజ తెలిపారు. రోలుగుంట జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 330 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో వుంటుందన్నారు.

**పగడ్బందీ ఏర్పాట్లు**

**నర్సీపట్నం:** పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో సాయిశైలజ తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో జెడ్పీ మెయిన్ స్కూల్, గవర్నమెంట్ హైస్కూల్, జెడ్పీ గరల్స్ హైస్కూల్, నారాయణ, చైతన్య, డాన్‌బాస్కో, సెంటాయన్స్, నర్సీపట్నం మండలంలో వేములపూడి పీబీఎం జెడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్లో మొత్తం తొమ్మిది పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో 2,230 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందన్నారు.

**ఆర్టీసీలో ఉచిత ప్రయాణం..**

ప్రభుత్వ ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని ఆర్టీసీ డీఎం ధీరజ్ తెలిపారు. తమ సిబ్బందికి విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపితే సరిపోతుందన్నారు. సాధారణ షెడ్యూల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. ఎస్ఆర్‌పేట రూట్‌లోని వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల సౌలభ్యం దృష్ట్యా ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలకు రెండు బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

Date: 03/04/2023, Edition: Anakapalle(Narsipatnam), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజన



సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎస్సై మహమ్మద్‌అలీ

**తుమ్మపాల** : వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందుతుందని పట్టణ ఎస్సై మహమ్మద్ అలీ అన్నారు. పట్టణంలోని జేఎంజే ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఆదివారం సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఉన్న జ్ఞానాన్ని వెలికితీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నక్షత్రం, ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

Date: 03/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## బస్సులో మరిచిపోయిన బ్యాగు అప్పగింత

నక్కపల్లి, న్యూస్‌టుడే: బస్సులో ప్రయాణిస్తూ మర్చిపోయిన బ్యాగును పోలీసులు భద్రంగా మహిళకు అప్పగించారు. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖలో మహిళా పోలీసుగా పనిచేస్తున్న ఎస్.చంద్రిక ఆదివారం ఆర్టీసీ బస్సులో వచ్చి నక్కపల్లిలో దిగారు. కొద్ది సేపయ్యాక బస్సులో హ్యాండ్ బ్యాగు మరిచిపోయినట్లు గుర్తించిన ఆమె వెంటనే నక్కపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై ఆదేశాలతో హైవే పెట్రోలింగ్ సిబ్బంది తిరుపతిరావు, అప్పారావు బస్సును వేంపాడు వద్ద ఆపి తనిఖీ చేయగా హ్యాండ్ బ్యాగు కనిపించింది. ఇందులో రూ.7 వేల నగదు, పావు తులం బంగారం భద్రంగా ఉండగా.. వాటిని చంద్రికకు అప్పగించారు.

Date : 03/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ABN
ఆంధ్రజ్యోతి

# నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తులు

» కిక్కిరిసిన క్యూలైన్లు

**అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 2:** ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతిగాంచిన స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. కొత్త అమావాస్య జాతర జరుగుతున్న నేపథ్యంలో రెండు ఆదివారాల కంటే ఈ ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి అధికమైంది. అనకాపల్లి, విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున ఆలయ అర్చకులు అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం పెట్టిన తరువాత భక్తులకు దర్శనం కల్పించారు. గత రెండు ఆదివారాలతో పోల్చితే ఈ వారం రూ.100 రూ.200 క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉచిత దర్శనం భక్తుల క్యూ రజక కాలనీ వరకు



క్యూలో ఉన్న భక్తులు

ఉంది. భక్తుల తాకిడి అధికమవ్వడంతో ఆలయానికి వచ్చే మార్గాలు భక్తులతో సందడిగా మారింది. అనకాపల్లి, విశాఖ జిల్లాల నుంచి పలుశాఖల అధికారులు కూడా వచ్చి కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఐదు గంటలు దాటినా అమ్మవారి ఆలయంలో భక్తుల సందడి తగ్గలేదు. ఆలయ కాటేజిలు, పరిసర ప్రాంతాల్లోని తోటల్లో భక్తులు వంటలను చేసి అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకుని కుటుంబ



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

సభ్యులంతా సహపంక్తి భోజనాలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో బండారు ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సీఐ దాడి మోహనరావు, భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ సీఐ టి. శ్రీనుల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI MAIN), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ABN
ఆంధ్రజ్యోతి

# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయాలి

**మునగపాక, ఏప్రిల్ 2:** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయాలని, అపుడే వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎస్ఐ మహమ్మద్ ఆలీ అన్నారు. ఆదివారం ఆయన జేఎంజే హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఈ సైన్స్ ఎగ్జిబిషన్ చాలా కీలకమైనదఅన్నారు. అనంతరం వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, కరస్పాండెంట్ నక్షత్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎస్ఐ మహమ్మద్ ఆలీ

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI MAIN), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

## మట్టి తరలిస్తున్న వాహనాలు పోలీసులకు అప్పగింత

**అచ్యుతాపురం, ఏప్రిల్ 2:** అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తూ పట్టుబడిన వాహనాలను రెవెన్యూ అధికారులు పోలీసులకు అప్పగించారు. జంగులూరు రెవెన్యూ పరిధిలోని ఊర చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా ఎక్సకవేటర్ సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. విషయం తెలిసిన తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదేశాల రెవెన్యూ సిబ్బంది దాడి చేయగా ఎక్సకవేటర్, ఐదు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి అప్పగించారు.

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

## పరీక్షల నిర్వహణ కత్తిమీద సామే

**నక్కపల్లి, న్యూస్‌టుడే:** నేటి నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలకు సంబంధించి నక్కపల్లిలోని ఓ కేంద్రంలో నిర్వహణ అధికారులకు కత్తి మీద సాము కానుంది. మండలంలో నక్కపల్లిలో మూడు, వేంపాడు, గొడిచెర్లతో కలిపి మొత్తం ఐదు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. స్థానిక ఉన్నత పాఠశాల కేంద్రంలో మాస్ కాపీయింగ్, బయట రద్దీని నియంత్రించడానికి పోలీసులు తలమునకలయ్యారు. మిగిలిన అన్ని కేంద్రాలకు ప్రహరీ ఉండగా, ఇక్కడ లేదు. ప్రహరీకి చుట్టూ గదులున్నాయి. దీంతో ఒకరిద్దరు పోలీసులు వీటిని పర్యవేక్షించాలంటే కష్టమే. ఈ కేంద్రం వద్ద కనీసం ఐదుగురినైనా ఏర్పాటు చేయాల్సి ఉంది. సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేసే పనిలో పోలీసులు, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణలో అధికారులు తలమునకలయ్యారు.

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

సాక్షి



## ఇరు వర్గాల కొట్లాట

భూ వివాదం కారణంగా గవరవరంలో ఇరు వర్గాలు కొట్లాటకు దిగాయి. 17 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

8లో

సాక్షి

# ఇరు వర్గాల కొట్లాట

- భూ వివాదమే కారణం
- రెండు వర్గాలకు చెందిన 17మందిపై కేసులు
- పెప్పర్ స్ప్రే, చాకుతో ప్రత్యర్థులపై దాడి చేసిన ఏఆర్ కానిస్టేబుల్

**చోడవరం రూరల్:** భూవివాదానికి సంబంధించి సర్వే చేయడానికి వచ్చిన రెవెన్యూ అధికారుల సమక్షంలో ఇరువర్గాలు కొట్లాటకు దిగి, కర్రలు, కత్తులు, పెప్పర్‌స్ప్రే వంటి వాటితో దాడులు చేసుకున్న ఘటన మండలంలోని గవరవరం గ్రామంలో చోటు చేసుకుంది. దీంతో ఇరువర్గాలకు చెందిన 17 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ కొట్లాటలో ఏఆర్ కానిస్టేబుల్ ప్రధాన భూమిక వహించడం విశేషం. పోలీసుల కథనం ప్రకారం గవరవరం రెవెన్యూ గ్రామ పరిధిలో జి.జగన్నాథపురం గ్రామానికి వెళ్లే రోడ్డులో ఖండిగాతగా పేర్కొనే వ్యవసాయ భూముల వద్ద గ్రామ సర్పంచ్ చప్పగడ్డి మాణిక్యం కుమార్తె జొన్నపల్లి చినతల్లి చెందిన భూమిలో ఏఆర్ కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు ఉరఫ్ నానాజీ ఫెన్సింగ్ వేశాడన్న ఫిర్యాదుపై రీ సర్వే నిమిత్తం శనివారం తహసీల్దార్ తిరుమలబాబు, వీఆర్‌వో రమణమూర్తి ఆ భూమి వద్దకు వెళ్లారు. భూ వివాదాలు అడుగుతున్న సమయంలో ఏఆర్ కానిస్టేబుల్ అప్పలనాయుడు కలగజేసుకోవడం ఇరు వర్గాల మధ్య కొట్లాటకు దారి తీసింది. పొలంలో ఒక వర్గం



కత్తితో దాడి చేస్తున్న కానిస్టేబుల్, ఎదుర్కొంటున్న ప్రత్యర్థులు

కర్రలతో దాడికి దిగగా మరో వర్గంలోని కానిస్టేబుల్ పెప్పర్ స్ప్రే జల్లి, చాకుతో అందినవారినల్లా పొడిచాడు. ఈ దాడుల్లో ఇరువర్గాల వారు గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. గొడవ రోడ్డుకు వల్లంగాఉన్న భూమిలో జరగడంతో తహసీల్దార్ ఏమీ చేయలేని స్థితిలో ఉండి పోయారు. ఇరు వర్గాల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు 17 మందిపై కేసులునమోదు చేసినట్టు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. చప్పగడ్డి దేముడునాయుడు ఫిర్యాదు మేరకు వంకల అప్పలనాయుడు, ఉప్పుల అప్పారావుతోపాటు మరో ముగ్గురిపై, వంకల అప్పలనాయుడు ఫిర్యాదు మేరకు చప్పగడ్డి అర్జున్, అప్పలనాయుడు, దేవుళ్ల నాయుడు, జొన్నపల్లి వెంకటరమణ, దేవుడునాయుడుల తోపాటు మరో ఏడుగురిపైనా కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.గాయపడిన వారు చోడవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు.

Date: 03/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రజ్యోతి

# గవరవరంలో భూ వివాదం

## సర్వే సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ

- తహసీల్దార్ సమక్షంలోనే కర్రలతో పరస్పరం దాడులు
- కత్తితో దాడికి యత్నించిన ఏఆర్ కానిస్టేబుల్
- ఇరువర్గాలకు చెందిన 17 మందిపై కేసులు నమోదు

చోడవరం మండలం గవరవరంలో భూమి సంబంధించి ఇరువర్గాల మధ్య తలెత్తిన గొడవ ఘర్షణకు దారి తీసింది. సర్వే చేయడానికి వచ్చి తహసీల్దారు, వీఆర్వో ఎదుటే పరస్పరం కర్రలతో దాడులు చేసుకున్నారు. విశాఖలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఒక వర్గానికి చెందిన వ్యక్తి చుర కత్తితో ప్రత్యర్థి వర్గంపై దాడికి యత్నించాడు. అనంతరం పోలీసులకు పరస్పరం ఫిర్యాదులు చేసుకోగా, ఇరువర్గాలకు చెందిన 17 మందిపై కేసులు నమోదు చేశారు.

-వార్త 7వ పేజీలో



ప్రత్యర్థులపై కత్తితో దాడికి యత్నిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు

ఆంధ్రజ్యోతి

# గవరవరంలో భూ వివాదం

## సర్వే సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ

- తహసీల్దార్ సమక్షంలోనే కొట్లాట
- ఇరువర్గాలకు చెందిన 17మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- విశాఖనగర పరిధిలో గల ఏఆర్ కానిస్టేబుల్‌పైనా కేసు



గవరవరంలో కొట్లాటకు దిగిన ఇరుపక్షాలు



భూ సర్వేకు వచ్చిన తహసీల్దార్ తిరుమలబాబు

**చోడవరం, ఏప్రిల్ 2:** మండలంలోని గవరవరంలో భూ వివాదం చోటుచేసుకుంది. ఇరువర్గాల మధ్య తలెత్తిన ఘర్షణలో ఒకరిపై మరొకరు బాహాబాహీకి దిగడంతో పాటు, కర్రలు, పెప్పర్ స్ప్రే, చురకత్తులతో దాడులకు పాల్పడడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అయితే తహసీల్దార్ సమక్షంలోనే ఈ దాడులకు దిగడం సంచలనంగా మారింది. ఈ ఘటనలో ఓ వర్గం తరఫున విశాఖనగర పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఉండడంతో అతనిపై ప్రధాన నిందితుడిగా పోలీసులు కేసు నమోదు చేయడం విశేషం. అందుకు సంబంధించిన వివరాలివి.

గవరవరం గ్రామంలో 52 సెంట్ల భూమికి సంబంధించి అదే గ్రామానికి చెందిన ఉప్పల అప్పారావు కుటుంబీకులకు, ఆ పంచాయతీ సర్పంచ్ చప్పగడ్డి మాణిక్యమ్మ కుటుంబీకులైన చప్పగడ్డ దేముళ్లునాయుడులకు మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ భూమిపై తమకే హక్కులున్నాయంటూ ఇరుపక్షాల వ్యక్తులు కొంతకాలంగా గొడవలు, ఘర్షణలు పడడంతో కేసుల వరకూ వ్యవహారం వెళ్లింది. ఈ భూమికి ఒకపక్షం కంచె వేయడం, రెండో పక్షానికి చెందిన వ్యక్తులు దానిని పీకేయడంతో తరచూ వివాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉప్పల అప్పారావు కుటుంబానికి చెందిన వ్యక్తులు ఈ భూమిని రీ సర్వే చేసి తమకు న్యాయం చేయాలంటూ స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం 4.15 గంటలకు చోడవరం తహసీల్దార్ టి.తిరుమలబాబు, రెవెన్యూ సిబ్బందితో గవరవరంలోని వివాదాస్పద స్థలం వద్దకు చేరుకున్నారు. ఈ సర్వేకు హాజరుకావాలంటూ ఇరుపక్షాలకు చెందిన వ్యక్తులకు సమాచారం పంపడంతో వారు కూడా వచ్చారు. పొలానికి సంబంధించిన వివరాలను తహసీల్దార్ వాకబు చేస్తున్న సమయంలో ఏఆర్ కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడుతో సర్పంచ్ వర్గానికి చెందిన వ్యక్తులు వాదనకు దిగారు. దీంతో ఇరుపక్షాల మధ్య మాటామాటా పెరిగి దాడులకు దిగారు. కర్రలు, ఇతర ఆయుధాలు ఉపయోగించి దాడులు చేసుకున్నారు. తహసీల్దార్ ఇచ్చిన సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన స్థలానికి చేరుకుని ఇరువర్గాలకు చెందిన వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. కాగా, ఈ ఘర్షణలో సర్పంచ్ మాణిక్యం వర్గానికి చెందిన చప్పగడ్డ అర్జున్, అప్పలనాయుడు, దేవుళ్లు, కొన్నపల్లి వెంకటరమణ, కొన్నపల్లి దేముళ్లు, మజ్జి రమణ, మజ్జి ఎరుకునాయుడులతో పాటు మరో ఐదుగురు వ్యక్తులు తమపై కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడినట్టు కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, తమపై ఉప్పల అప్పారావు వర్గానికి చెందిన కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు తనపైనా, తమ కుటుంబ సభ్యులైన వెంకటరమణతో పాటు, అతని కుమారుడిపైనా పెప్పర్ స్ప్రే చల్లి చురకత్తితో దాడికి పాల్పడినట్టు రెండో వర్గానికి చెందిన చప్పగడ్డ దేముళ్లునాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మేరకు రెండు వర్గాలకు చెందిన 17మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సర్పంచ్ వర్గానికి చెందిన చప్పగడ్డి అర్జున్, చప్పగడ్డ అప్పలనాయుడు, చప్పగడ్డ దేముళ్లునాయుడు, కొన్నపల్లి వెంకటరమణ, కొన్నపల్లి దేవుడునాయుడు, మజ్జి రమణ, మజ్జి ఎరుకునాయుడు, మజ్జి అప్పలస్వామి, అప్పం వెంకటరమణ, చప్పగడ్డి శ్రీను, గుమ్మాల సత్తిబాబు, గుమ్మాల ఈశ్వరరావులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సర్పంచ్ వర్గీయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఆర్ కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు, ఉప్పల అప్పారావు, ఉప్పల లక్ష్మణ, ఉప్పల నాగరాజు, బాలిబోయిన వెంకటరత్నంలపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని, కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు చురకత్తితో దాడి చేయడంతో ఇద్దరికి స్వల్పంగా గాయాలయ్యాయని తెలిపారు. వాదంపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI MAIN), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# పెప్పర్ స్ప్రే చల్లి.. కత్తితో కానిస్టేబుల్ దాడి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గవరవరంలో భూముల సరిహద్దు విషయమై తహసీల్దారు తిరుమలబాబు సమక్షంలో ఇరువర్గాల మధ్య కొట్లాట చేసుకుంది. ఈ మేరకు పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసరావు కథనం ప్రకారం.. గవరవరం రెవెన్యూ గ్రామ పరిధిలో జి. జగన్నాథపురం గ్రామానికి వెళ్లే దారిలో సర్పంచి చప్పగడ్డి మాణిక్యం కుమార్తె జొన్నపల్లి చిన్నతల్లికి చెందిన సుమారు 45 సెంట్ల భూమి ఉంది. ఏఆర్ కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు ఈమె భూమిలోకి చొచ్చుకొని వచ్చి కంచె వేశారనే ఫిర్యాదుతో తహసీల్దారు తిరుమలబాబు, వీఆర్వో రమణమూర్తి, సిబ్బంది వెళ్లి ఇరువర్గాలను విచారణ చేశారు. రెవెన్యూ సిబ్బంది భూమి వివరాలు అడుగుతున్న సమయంలో కానిస్టేబుల్ పెప్పర్ స్ప్రే చల్లి చేతిలో ఉన్న చిన్నపాటి కత్తితో అందివచ్చిన వారినల్లా గాయపరిచి హల్‌చల్ చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య కొట్లాట చోటుచేసుకుంది. అందిన ఫిర్యాదుల మేరకు ఇరువర్గాలకు చెందిన 17 మందిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. చప్పగడ్డి దేముడునాయుడు ఫిర్యాదు మేరకు వంకల అప్పలనాయుడు, ఉప్పల అప్పారావు, లక్ష్మణ, నాగరాజు, బాలిబోయిన వెంకటరత్నంపై కేసు నమోదు చేయగా, వంకల అప్పలనాయుడు ఫిర్యాదు మేరకు చప్పగడ్డి అర్జున్, చప్పగడ్డ అప్పలనాయుడు, దేముళ్లునాయుడు, జొన్నపల్లి వెంకటరమణ, మజ్జి రమణ, ఎరుకునాయుడు, అప్పలస్వామి తదితర 12 మందిపై కేసు నమోదు చేశామన్నారు. గాయపడిన వారిని చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించినట్లు వివరించారు.



కత్తితో దాడికి పాల్పడుతున్న ఏఆర్ కానిస్టేబుల్ వంకల అప్పలనాయుడు

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

## అన్నదమ్ముల్లా కలిసిమెలిసి పనిచేద్దాం

మునగపాక : వర్గ విభేదాలు లేకుండా వైఎస్సార్ సీపీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో గెలుపు దిశగా పనిచేయాలని ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ అన్నారు. ఆదివారం మండలంలోని వాడ్రాపల్లిలో మునగపాక ఎంపీటీసీ సూరిశెట్టి రాము ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ శ్రేణుల నుంచి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్, సుకుమారవర్మ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య చిన్నపాటి విభేదాలు వస్తాయని అంతమాత్రాన మన మంతా వేరుకాదన్నారు. తెలుసో తెలియకో చిన్న పాటి లోపాలు ఎక్కడైనా జరిగినా వాటిని సరిదిద్దుకుని వైఎస్సార్ సీపీ కుటుంబంలో అందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో యలమంచిలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయమే ధ్యేయంగా నాయకులంతా అంతరాలు మరిచి సఖ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో మండల సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ మళ్ల సంజీవరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు టెక్కలి కొండలరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు పాల్గొన్నారు.

Date: 03/04/2023, Edition: Anakapalle (Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net

## విద్యార్థిని మృతిపై విచారణ చేయాలి

రోలుగుంట, న్యూస్‌టుడే: రోలుగుంట కస్తూర్బా విద్యార్థిని చిట్టెమ్మ అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు కె.వి.సూర్యప్రభ, ఎల్.గౌరీ డిమాండు చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 5న చలో దిల్లీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 5న చలోదిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అడిగర్ల రాజు పేర్కొన్నారు. నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగపరిశ్రమలను ప్రైవేటీకరించాలని కేంద్రం యోచిస్తోందన్నారు. ధరల పెరుగుదల వల్ల కార్మిక కుటుంబాలన్నీ ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**రోలుగుంట:** ఈనెల 5న చలో దిల్లీ జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు ఈరెల్ల చిరంజీవి కోరారు. నాయకులు పోతురాజు, రామారావు, నూకరాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

Date : 03/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనం: అయ్యన్న



అయ్యన్నకు మహిళల హారతులు

**గొలుగొండ, న్యూస్‌టుడే:** మూడున్నరేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. పాతకృష్ణదేవిపేటలో ఆదివారం 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఆయనకు హారతులు పట్టి గ్రామంలోకి ఆహ్వానించారు. అయ్యన్న మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి ఎంతసేపూ బటన్ నొక్కాను. ప్రజలు బాగుపడుతున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చక్కగా పని చేసే వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం లాక్కోవడంతో కాలువల్లో పూడికతీత పనులు చేసేందుకు, వీధి దీపాలు వేసేందుకు ఒక్క రూపాయి అయినా ఉందా అని వైకాపాకు చెందిన సర్పంచులను ప్రశ్నించారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుని ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశానికి విజయం కట్టబెట్టాలని ఎదురు చూస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు అప్పలనాయుడు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

### మంత్రులు రాజీనామా చేయాలి: బుద్ధ

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల మండలి ఎన్నికల్లో ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఉత్తరాంధ్రకు చెందిన మంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరరావు డిమాండు చేశారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అమరావతి భూములను వైకాపా కార్యకర్తలకు పంపిణీ చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. అమరావతి ప్రాంత రైతులు 1200 రోజులుగా ఉద్యమం చేస్తుంటే.. వారిచ్చిన భూములను తాకట్టు పెట్టాలని, దోచుకోవాలని చూడటం సిగ్గుచేటన్నారు.

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## 5న తెదేపా ఉత్తరాంధ్ర సదస్సు

**విశాఖపట్నం, న్యూస్‌టుడే:** తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర (జోన్-1) ప్రాంతీయ సదస్సు ఈనెల 5న నగరంలో జరగనుంది. పీఎంపాలెం సమీపంలోని విశాఖ కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న ఈ సదస్సులో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన బూత్ కమిటీ, క్లస్టర్, జోన్ కమిటీల అధ్యక్షులు, నియోజకవర్గాల బాధ్యులు, పార్టీ రాష్ట్ర కమిటీ నేతలు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ నేతలు పాల్గొననున్నారు. సదస్సులో పాల్గొనేందుకు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అదేరోజు విశాఖ రానున్నారని విశాఖ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గతంలో రెండు సార్లు జోన్-1 సదస్సు వాయిదా పడిందని, ఈ సారి మాత్రం కచ్చితంగా జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు పర్యటన పూర్తి వివరాలు ఇంకా రాలేదన్నారు. ఆరోజు ఉదయం 10 గంటలకు విమానంలో విశాఖ చేరుకుని, నేరుగా సదస్సు జరిగే ప్రాంగణానికి వెళతారన్నారు.

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# విజయీభవ



పరవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో వెంకట లక్ష్మమ్మ

- నేటి నుంచి పదో తరగతి పరీక్షలు
- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- ప్రత్యేక తనిఖీ బృందాల నియామకం

సాక్షి, అనకాపల్లి: పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని నిపుణులు తెలిపారు. పరీక్ష సమయానికి ముందే కేంద్రానికి చేరుకోవాలని, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని విద్యాశాఖాధికారులు సూచించారు. రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్ష జరుగనుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం పక్కా ఏర్పాట్లు చేసింది. జిల్లాలో 23,913 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 22,232 మంది రెగ్యులర్, మరో 1681 మంది ప్రైవేటు(వన్స్ ఫెయిల్డ్) విద్యార్థులున్నారు. పరీక్షల నిర్వహణకు 111 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 111 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 111 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను నియమించారు. సిట్టింగ్ స్క్వాడ్‌లు 29, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఐదు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో వసతి, ఫర్నిచర్ సౌకర్యం కల్పించారు. తాగునీటి సౌకర్యంతో పాటు,ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.ఆదివారం డీఈవో వెంకట లక్ష్మమ్మ, స్క్వాడ్ అధికారులుజిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లు పరిశీలించారు.

### కేంద్రాల వద్ద సెక్షన్ 144

పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. పరీక్ష కేంద్రాలుగా గుర్తించిన పాఠశాలలకు వంద మీటర్ల దూరం వరకు 144వ సెక్షన్ అమలు చేస్తున్నారు. అదే విధంగా జెరాక్స్ సెంటర్లు మూసివేయాలని నోటీసులు ఇచ్చారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందు నుంచి కేంద్రాల్లోకి అనుమతిస్తారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని ఇప్పటికే విద్యాశాఖాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సెల్‌ఫోన్‌లు తీసుకురాకూడదు..

## పరీక్షల వేళ జాగ్రత్త సుమీ..!

- ఉదయం 8.45 గంటల నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. 9.30 తరువాత అనుమతించరు.
- విద్యార్థులు తమ హాల్‌టికెట్లను తప్పనిసరిగా తీసుకెళ్లాలి.
- పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు మొబైల్ ఫోన్ ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లు, కెమెరాలు, ఇయర్ ఫోన్లు, స్పీకర్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలేమీ తీసుకువెళ్లరాదు.
- ఫిజికల్ సైన్స్ కోసం కేటాయించిన 12 పేజీల ఆన్సర్ బుక్‌లెట్‌లో ఫిజికల్ సైన్స్ జవాబులు రాయాలి. బయాలజికల్ సైన్స్ కోసం అందించబడిన ప్రత్యేక 12 పేజీల ఆన్సర్ బుక్‌లెట్‌లో బయాలజీ సైన్స్ జవాబులు రాయాలి.
- అభ్యర్థులు అత్యవసర పరిస్థితుల్లో మినహా 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల(పరీక్ష సమయం) వరకు పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లడానికి అనుమతించరు.
- 12.45 గంటల లోపు పరీక్ష హాల్ నుంచి ప్రశ్న పత్రం లేదా జవాబు బుక్‌లెట్‌ని తీసుకెళ్లడానికి అనుమతించరు.
- పరీక్ష సమయంలో ఎలాంటి దుర్వినియోగానికి పాల్పడిన అభ్యర్థులు తదుపరి పేపర్‌లను రాయడానికి అనుమతించరు.
- 'ఓఎంఆర్ బార్ కోడింగ్' అన్ని పేపర్లపై ముద్రించారు. పరీక్ష ప్రారంభానికి ముందు, అభ్యర్థికి 24 పేజీలతో కూడిన ఆన్సర్ బుక్‌లెట్, పరీక్ష యొక్క వివరాలతో కూడిన ప్రింటెడ్ బార్-కోడెడ్ ఓఎంఆర్ షీటు అందించబడుతుంది. అభ్యర్థి ఓఎంఆర్ షీటుపై ముద్రించిన వివరాలను అతని/ఆమె పేరు, ఫోటో, రోల్ నంబర్ మొదలైన వాటితో పరిశీలించాలి. ఏదైనా తేడా ఉంటే వెంటనే ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకెళ్లాలి.

### జిల్లాలో వివరాలు ఇలా ...

- జిల్లాలో 111 పరీక్ష కేంద్రాలు
- 111 మంది చీఫ్ సూపరింటెండెంట్లు
- 111 డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు
- జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు- 5
- సిట్టింగ్ స్క్వాడ్‌లు- 29
- సమస్యాత్మక కేంద్రాలు- 5

**కంట్రోల్ రూమ్ నంబర్లు 9490462025, 0177292969**

పరీక్ష విధులకు నియమితులైన ఉపాధ్యాయులు కూడా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకురాకూడదు. ప్రతి రోజూ ఉదయం 8.30 గంటలకు కేంద్రంలో రిపోర్ట్ చేయాలి. ఈ సారి ప్రశ్న పత్రాలపై ప్రత్యేక గుర్తింపు నంబర్‌ను ముద్రించారు. ప్రశ్న పత్రం బయటకు వస్తే, అది ఎక్కడ నుంచి వచ్చిందనేది ఈజీగానే గుర్తించే అవకాశం ఉంది. ఇందుకు బాధ్యులైన ఉపాధ్యాయులపై ఈ సారి కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖాధికారులు ఇప్పటికే ప్రకటించారు.

### నేటి నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు కూడా ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ జరగనున్నాయి. జిల్లాలో 4 ఓపెన్ టెన్త్ పరీక్ష కేంద్రాల్లో 872 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. అదేవిధంగా 9 ఓపెన్ ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో 1982 మంది హాజరుకానున్నారు.

Date: 03/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 7
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# 'తుమ్మపాల' పరిరక్షణకు రైతు ఉద్యమం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సహకార రంగంలోని తుమ్మపాల చక్కెర కర్మాగారం పరిరక్షణకు రైతు ఉద్యమం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. వెంకుపాలెంలో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో ఆదివారం మాట్లాడుతూ.. చక్కెర కర్మాగారం ఆస్తులను స్వాహా చేసేందుకు మంత్రి అమర్‌నాథ్ కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ కర్మాగారం రైతులకే చెందుతుందన్నారు. ఆదాయమంతా రైతులకే చెల్లించాల్సి ఉంటుందన్నారు. హామీలన్నీ అమలు చేసినట్లు గొప్పలు చెబుతున్న సీఎం జగన్ పాదయాత్రలో అనకాపల్లి వచ్చినప్పుడు తుమ్మపాల చక్కెర కర్మాగారంపై ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 120 గ్రామాల్లోని 13 వేల మంది రైతుల జీవితాలు ఈ కర్మాగారంతో ముడిపడి ఉన్నాయని చెప్పారు. నాయకులు శ్రీనివాసరావు, సూరిబాబు, రాము, శంకరరావు, నారాయణరావు, గణేష్, రామకృష్ణ, నూకరాజు, కొండబాబు, నాగరాజు పాల్గొన్నారు.

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ABN
ఆంధ్రజ్యోతి

# పేదల ముసుగులో వైసీపీ కార్యకర్తలకు అమరావతి భూములు : నాగ జగదీశ్

**అనకాపల్లి అర్బన్, ఏప్రిల్ 2:** అమరావతి భూములను పేదల ముసుగులో వైసీపీ కార్యకర్తలకు 900 ఎకరాలు కట్టబెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. పేదలకు భూములు పంపిణీ చేస్తున్నామని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటన విడ్డూరంగా ఉందన్నారు. అమరావతి రైతులు రాజధాని కోసం ఇచ్చిన భూములను పేదల ముసుగులో కాజేసేందుకు ప్రయత్నించడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. అమరావతి ప్రాంత రైతులు 1200 రోజులుగా ఉద్యమం చేస్తుంటే ఒక్క ప్రజాప్రతినిధి కూడా వారి సమస్యను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతులు ఇచ్చిన భూములను దోచుకోవడానికి, తాకట్టు పెట్టడానికి, ధ్వంసం చేయడానికి నిత్యం ఆలోచనలు చేస్తూ జీవోలు జారీ చేయడం, కోర్టుల ద్వారా మొట్టికాయలు తినడం అలవాటు చేసుకున్నారే తప్ప రైతు సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. నాడు అమరావతిలో ఒక్క ఇటుక పడలేదని, శ్మశానమని, ఏడారి అని కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పిన మంత్రులు ఇప్పుడు ఆ భూములను ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే కొంతమంది ఎమ్మెల్యేలు అమరావతికి మద్దతుగా మాట్లాడుతున్నారన్నారు.

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI MAIN), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# వెంకన్నపాలెంలో భూకబ్జా



## సర్వే నంబరు 737లో వందలాది ఎకరాలు అన్యాక్రాంతం

- మామిడి, జీడిమామిడి తోటలు సాగు
- క్రయవిక్రయాలు జరుపుతున్న అధికార పార్టీ నాయకులు
- గతంలో ఎకరా రూ.2 లక్షలకు విక్రయం
- 'ఆంధ్రజ్యోతి'లో కథనంతో అడ్డుకున్న రెవెన్యూ అధికారులు
- తాజాగా మరోసారి ఎకరా రూ.4 లక్షలకు అమ్మకం
- వారం రోజుల నుంచి యంత్రాలతో భూమి చదును పనులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

మాకవరపాలెం, ఏప్రిల్ 2:

**మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ప్రభుత్వ భూములను ఆక్రమించి యంత్రాలతో చదును చేస్తున్నారు. అనంతరం మామిడి, జీడిమామిడి, కొబ్బరి, సరుగుడు మొక్కలు నాటుతున్నారు. మరికొందరు ఆక్రమణదారులు ఏకంగా భూములను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికారుల హెచ్చరికలను కబ్జాదారులు బేఖాతరు చేస్తున్నారు.**

మండలంలో అన్‌రాక్ పరిశ్రమ ఏర్పాటు కావడం, త్వరలో వైద్య కళాశాల నిర్మాణం జరగనుండడంతో భూముల విలువ గణనీయంగా పెరిగింది. దీంతో అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ప్రభుత్వ భూములపై కన్నేశారు. దర్జాగా ఆక్రమించుకుని యంత్రాలతో చదును చేయిస్తున్నారు. వెంకన్నపాలెం సర్వే నంబరు 737లో మొత్తం 1,600 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది. ఇందులో 1,172 ఎకరాలు అటవీ భూమికాగా, మిగిలినది రెవెన్యూ శాఖకు చెందినది. దీనిని కన్నూరిపాలెం, మాకవరపాలెం, రామన్నపాలెం, జి.వెంకటాపురం, రాచపల్లి, ఎరకన్నపాలెం, ... మిగతా 8వ పేజీలో

ప్రభుత్వ భూమిలో జీడిమామిడి తోటలు

ABN ఆంధ్రజ్యోతి

## వెంకన్నపాలెంలో భూ కబ్జా

... 5వ పేజీ తరువాయి

ెంకయ్యపాలెం గ్రామాలకు చెందిన కొంతమంది రైతులు ఆక్రమించుకుని మామిడి, జీడిమామిడి తోటలు సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కన్నూరిపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సుమారు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని జీడిమామిడి సాగుచేస్తుండగా, అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు ఎకరాల రూ.2 లక్షల రూపాయలకు కొనుగోలు (అనధికారికంగా) చేసి, రూ.100 స్టాంపు పేపర్లపై 'అమ్మకపు ఒప్పందం' రాసుకున్నారు. అనంతరం భూమిని చదును చేయడం ప్రారంభించారు. దీనిపై అప్పట్లో 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు స్పందించి భూమి చదును పనులను నిలుపుదల చేయించారు. తరువాత రెవెన్యూ అధికారులు ఇటువైపు రావడం మానేశారు. ఈ నేపథ్యంలో అదే భూమిని వైసీపీ నాయకులు (గతంలో ఎకరా రూ.2 లక్షలకు కొనుగోలు చేసిన వ్యక్తులు) ఎకరా రూ.4 లక్షలకు విక్రయించారు. భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు వారం రోజుల నుంచి భూమిని చదను చేయిస్తున్నారు. కానీ రెవెన్యూ అధికారులు ఇటువైపు కన్నెత్తి అయినా చూడకపో వడం పలు అనుమానాలు తావిస్తున్నది. కాగా ప్రభుత్వ భూమి ఆక్రమణ, చదును చేయడంపై తహసీల్దార్ ఎంపీపీ ప్రసాదరావుని వివరణ కోరగా, భూములు చదును చేస్తున్న విషయం తన దృష్టికి రాలేదని, విచారణ జరిపి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# అగ్నిప్రమాదంలో మూగజీవాలు మృతి



అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గడ్డిమేటలు



అగ్ని ప్రమాదంలో గాయపడిన ఆవు

కోటవురట్ల : అగ్ని ప్రమాదంలో రెండు మూగజీవాలు మృతి చెందగా మరో మూడు పశువులు తీవ్రంగా గాయపడ్డాయి. వివరాలు ఇలా ఉన్నాయి. తంగేడు గ్రామానికి చెందిన శింగంపల్లి శ్రీను అనే రైతు పొలంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పశువుల పాకలు, రెండు గడ్డి మేటులు పూర్తి కాలిపోయాయి. ఈ ప్రమాదంలో ఒక గొర్రె, ఆవు పెయ్య మంటలకు తీవ్రంగా గాయపడి మృతి చెందాయి. మరో మూడు పశువులు తీవ్రంగా గాయపడ్డాయి. స్థానిక రైతులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ప్రమాదం ఎలా జరిగిందో తెలియదని రైతు శ్రీను ఆవేదనగా తెలిపాడు. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించినట్టు తెలిపాడు. రెవెన్యూ అధికారులు ప్రమాద వివరాలు నమోదు చేశారు.

# పదేళ్లకే నూరేళ్లు నిండాయి...

- రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి
- ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో ఘోరం

మాడుగుల రూరల్ : గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో పదేళ్ల వయస్సు కలిగిన పాఠశాల విద్యార్థి మువ్వల చంద్రశేఖర్ (10) ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో మృతి చెందిన ఘటన ఆలస్యంగా తెలియవచ్చింది. స్థానిక ఎస్ఐ పి. దామోదర్‌నాయుడు కథనం ప్రకారం సాగరం పంచాయతీ సురవరం గ్రామానికి చెందిన ముువ్వల చంద్రశేఖర్ తన తల్లిదండ్రులు నరేష్, నాగమణితో కలిసి శనివారం అనకాపల్లి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో శనివారం రాత్రి పది గంటల సమయంలో ఘాట్‌రోడ్డు జంక్షన్ సమీపంలో తాము వస్తున్న ఆటో దిగారు. వీరు జంక్షన్ సమీపంలో కిరణా షాపు వద్దకు వెళ్లి, తిరిగి రోడ్డు దాటుతూ ఆటో వద్దకు వస్తుండగా పాడేరు నుంచి



ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో ప్రమాదంలో మృతి చెందిన చంద్రశేఖర్

ఘాట్‌రోడ్డు వైపు వస్తున్న బొలేరో వాహనం బలంగా ఢీకొట్టి పరారైంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఎస్ఐ దామోదర్ నాయుడు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరారైన వాహనం కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నర్సీపట్నం : పట్టణంలో పాత సంతబయలకు చెందిన పి.ఈశ్వరరావు(50) మద్యానికి బానిసై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని టౌన్ ఎస్ఐ గోవిందరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలివి. మృతుడు ఏజెన్సీ వ్యాపారం చేస్తూ, పాత సంతబయలలోని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం మద్యం సేవించి వచ్చి ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు.. ఇది గమనించి భార్య కేకలు వేయడంతో స్థానికులు వచ్చి తలుపులు కొట్టినా తియ్యకపోవడంతో, గడియ విరగ్గొట్టి తలుపు తీసేసరికి ఈశ్వరరావు చనిపోయి ఉన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## మహిళపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

గొలుగొండ : పాకలపాడు గ్రామంలో భూ వివాదంలో మూకల సూర్యనారాయణమ్మపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై గొలుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన అల్లు వెంకట రమణ అనే వ్యక్తికి మూకల సూర్యనారాయణమ్మ మధ్య భూ సమస్యలు ఉన్నాయి. శనివారం సాయంత్రం వెంకట రమణ సూర్యనారాయణమ్మపై దౌర్జన్యం చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆమె నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతోంది. దీనిపై గొలుగొండ పోలీసులు శనివారం రాత్రి పది గంటల సమయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

Date: 03/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# మహిళపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

గొలుగొండ: పాకలపాడు గ్రామంలో భూ వివాదంలో మూకల సూర్యనారాయణమ్మపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై గొలుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామానికి చెందిన వెంకట రమణ అనే వ్యక్తికి మూకల సూర్యనారాయణమ్మ మధ్య భూ సమస్యలు ఉన్నాయి. శనివారం సాయంత్రం వెంకట రమణ సూర్యనారాయణమ్మపై దౌర్జన్యం చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆమె నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతోంది. శనివారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నర్సీపట్నం: పాత సంతబయలకు చెందిన ఈశ్వరరావు(50) మద్యానికి బానిసై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని టౌన్ ఎస్ఐ గోవిందరావు తెలిపారు. ఆదివారం మద్యం సేవించి వచ్చి ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు.. గమనించి భార్య కేకలు వేయడంతో స్థానికులు వచ్చి తలుపులు కొట్టినా తియ్యకపోవడంతో, విరగ్గొట్టి తలుపు తీసేసరికి ఈశ్వరరావు చనిపోయి ఉన్నాడు.

Date: 03/04/2023, Edition: Alluri Sitarama Raju (Alluri Sitarama Raju District), Page: 8
Source : https://epaper.sakshi.c

epaper.eenadu.net

## మనస్తాపంతో చిరువ్యాపారి ఆత్మహత్య

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నంలో ఆలేటి జమ్మయ్య వీధికి చెందిన చిరు వ్యాపారి **పెదిరెడ్ల ఈశ్వరరావు** (50) మనస్తాపంతో ఫ్యాన్‌కు ఉరేసుకుని



బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్సై గోవిందరావు కథనం ప్రకారం.. కొన్నాళ్ల కిందటి వరకు ఈశ్వరరావు ఏజెన్సీలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు వ్యాపారం చేస్తుండేవాడు. ఇటీవల కాలంలో మద్యానికి బానిసయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు తోడయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం మద్యం తాగి ఇంటికి వచ్చిన ఈశ్వరరావును భార్య సుజాత నిలదీసింది. దీంతో మనస్తాపం చెందిన ఆయన గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. ఎంతకూ బయటకు రాకపోవడంతో వెళ్లి చూడగా ఉరేసుకుని కనిపించాడు. చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగలగొట్టి ఆయనను కిందకు దించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధ్రువీకరించారని ఎస్సై చెప్పారు.

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo

epaper.eenadu.net

## పిడుగుపాటుకు రెండు గేదెల మృతి | యువకుడికి గాయాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: సీతానగరంలో ఆదివారం సాయంత్రం పిడుగుపడి రెండు పశువులు మృతిచెందగా, ఓ యువకుడు గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రగడ చక్రవర్తి రెండు గేదెలను ఊరు చివర ఉన్న పొలంలో మేపేందుకు వెళ్లాడు. ఆకస్మాతుగా కురిసిన వర్షంతోపాటు సమీపంలో పిడుగు పడటంతో మూగజీవాలు రెండు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. చక్రవర్తి స్వల్పంగా గాయపడగా.. స్థానికులు నక్కపల్లి ఆసుపత్రికి తీసుకువచ్చారు.

### పశువుల పాక దగ్ధం

కోటవురట్ల, న్యూస్‌టుడే: రాజుల తంగేడు గ్రామంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని పశువుల పాక దగ్ధమైంది. ఈ ఘటనలో ఒక గొర్రె, ఒక గేదె సజీవ దహనం కాగా, మూడు పశువులు తీవ్రంగా గాయపడ్డాయి. బాధిత రైతు శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. పశువులతోపాటు గొర్రెను ఆదివారం మధ్యాహ్నం పాకలో కట్టేసి భోజనం చేసేందుకు ఇంటికి వచ్చారు. ప్రమాదవశాత్తూ పాకకు నిప్పంటుకుని గొర్రె, గేదె చనిపోగా, మూడు పశువులు కాలిన గాయాలతో కొనఊపరితో ప్రమాదం నుంచి బయటపడ్డాయి. సుమారు రూ.మూడు లక్షల నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా.



దగ్ధమవుతున్న పశువుల పాక

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తజనం



అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు



నూకాంబిక అమ్మవారు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొత్త అమావాస్య జాతరలో భాగంగా రెండో ఆదివారం కావడంతో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి, అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు తమ గృహాల వద్ద శనివారం రాత్రి అమ్మవారి పాట నిర్వహించి, కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో వంటకాలు చేసి అమ్మవారికి నివేదించారు. క్యూ కాంప్లెక్స్‌లన్నీ రద్దీతో నిండి ఆలయ రహదారిపై భక్తులు బారులు తీరారు. డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత, ఆలయ ఈవో బండారు ప్రసాద్, పట్టణ సీఐ దాడి మోహనరావులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

Date: 03/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# చలో ఢిల్లీ జయప్రదం చేయండి

- ఆశీలు పెంపునకు నిరసనగా నేడు దుకాణాల మూత



కూరగాయల మార్కెట్లో చిల్లర వర్తకుల ఆందోళన

**అనకాపల్లి రూరల్ :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని గాంధీ కూరగాయల మార్కెట్లో చిల్లర వర్తకులతో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా బడుగు వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇటీవల మృతి చెందిన కౌలు రైతు సంఘం సభ్యురాలు సూరిశెట్టి అప్పలనర్సకు నివాళులర్పించిన అనంతరం కూలీలు, చిల్లర వర్తకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పన్నుల మోతకు తోడు మార్కెట్లో ఆశీలు రుసుము పెంపును నిరసిస్తూ సోమవారం కూరగాయల మార్కెట్ బంద్ చేపట్టనున్నట్టు ప్రకటించారు. మార్కెట్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వారంతా డిమాండ్ చేశారు.

సాక్షి

# కళాసీల ధర్నా


నినాదాలు చేస్తున్న కళాసీలు

**రాంబిల్లి :** రసూల్ డెకార్ పరిశ్రమ వద్ద కళాసీలు ఆదివారం ధర్నా నిర్వహించారు. వీరికి సీఐటీయూ నాయకుడు రొంగలి రాము మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెజ్ కోసం భూములు కోల్పోయిన రైతులు కళాసీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ కళాసీలు లోడింగ్, అన్‌లోడింగ్ చేసేటపుడు వాహనాల యజమానుల నుంచి సొమ్ము వసూలు చేసి ఆయా సొమ్మును పంచుకుంటున్నారు. అయితే ఇకపై ఎటువంటి సొమ్మును కళాసీలకు చెల్లించవద్దని కంపెనీ యాజమాన్యం చెప్పడం దారుణమని రాము విమర్శించారు. కళాసీలకు పాత పద్ధతిలోనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

Date: 03/04/2023, Edition: Anakapalle(Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# గిరిజనుల నోట్లో మట్టి

## దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములపై పెద్దల కన్ను

- రెవెన్యూ అధికారుల సహకారం
- 37 ఎకరాలు భూస్వాముల పేరిట రికార్డుల్లో నమోదు
- వ్యాపారులకు సైతం విక్రయం
- భూములు ఖాళీ చేయాలని గిరిజనులపై వ్యాపారుల ఒత్తిడి
- ఇది తప్ప తమకు మరో ఆధారం లేదంటూ ఆదివాసీల గగ్గోలు
- ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు



గుంటి, కొత్తవీధి గ్రామాల్లోని గిరిజనుల భూములు ఇవే

దేవరాపల్లి(అనకాపల్లి జిల్లా), ఏప్రిల్ 2: ఏళ్ల తరబడి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములపై పెద్దల కన్నుపడింది. వారికి అధికార యంత్రాంగం చక్కగా సహకరించింది. ఇంకేముంది ఆ పేద గిరిజనుల సాగులో ఉన్న భూములు బడా భూస్వాముల పేరిట రికార్డుల్లోకి ఎక్కాయి. ఆ తర్వాత మరొకరికి విక్రయాలు జరిగిపోయాయి. ఇప్పుడు ఆ భూములు ఖాళీచేసి వేరే చోటుకు వెళ్లాలంటూ పెత్తందారులు ఒత్తిడి తెస్తుండడంతో గిరిజనులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం కేనాం పంచాయతీ శివారులో గుంటి, కొత్తవీధి గ్రామాలున్నాయి. గుంటిలో 7 కొండదొర గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. అదే గ్రామానికి ఆనుకుని ఉన్న కొత్తవీధి గ్రామంలో 9 ఆదిమజాతి గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరంతా సర్వే నంబరు 289లో ఉన్న 37 ఎకరాల కొండ భూములను 70 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్నారు. ఈ భూములపై తమకు హక్కులు కల్పించాలని, తమ పేర్లు రెవెన్యూ రికార్డుల్లో పొందుపరచాలని ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు వినతులు సమర్పించారు. తమ తాతతండ్రుల నుంచి సాగు చేసుకుంటున్న భూములు తమవేకదా అన్న ధీమాతో ఉండిపోయారు. ఇటీవల భూముల విలువ పెరగడంతో పరిసర ప్రాంతానికి చెందిన కొందరు భూస్వాములు అవి తమ పూర్వీకులవని, తమకే చెందుతాయని పేర్కొంటూ తెరపైకి వచ్చారు. గతేడాది జూన్‌లో మండలానికి వచ్చిన ఓ రెవెన్యూ అధికారిని కలిసి సహకారం కోరారు. ఆయన కేనాం ప్రాంతానికి చెందిన భూస్వాముల పేరిట ఆన్‌లైన్‌లో ఆ 37 ఎకరాలు నమోదుచేసి వాటికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేశారు. భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు రావడంతో భూస్వాములు వాటిని వేరే వారికి విక్రయించారు. వారి పేరిట రెవెన్యూ రికార్డుల్లో మార్పులు కూడా చేశారు. ఆ భూములు కొనుగోలు చేసిన వ్యాపారులు ఇప్పుడు గిరిజనులను ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, తమ భూములు లాక్కోవద్దని, తమకు ఆ భూములే ఆధారమని బతిమిలాడినా వారినల్లా గిరిజనులు వేడుకుంటున్నారు. మరోవైపు, గిరిజన పక్షపాతిగా చెప్పుకొనే ప్రభుత్వం తమకు హక్కు కల్పించాలని ఇక్కడివారు డిమాండ్ చేస్తున్నా స్పందించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ భూములపై సమగ్ర విచారణ జరిపించి హక్కులు కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

### ఈ భూమిని వదులుకోం!

మా పెద్దల నుంచి ఈ భూముల్లోనే ఉంటున్నాం. వీటినే సాగుచేస్తున్నాం. ఇన్నాళ్లకు ఎవరో వచ్చి ఈ భూమి ఇచ్చేయాలని అంటున్నారు. మా ప్రాణాలు పోయినా ఈ భూమిని వదులుకునేది లేదు. ప్రభుత్వం స్పందించి హక్కు కల్పించాలి.

- కోన చినదేముడు, గుంటి గ్రామం

### మాకు హక్కు కల్పించండి

70 ఏళ్లకుపైగానే ఈ భూములు సాగు చేసుకుని జీవిస్తున్నాం. ఇప్పుడు ఈ భూమి మీదికాదు అంటున్నారు. భూమిని నమ్ముకున్న మాకు అన్యాయం చేయవద్దు. ప్రభుత్వం మాకు న్యాయం చేసి మమ్మల్ని ఆదుకోవాలి.

- కాకి దేముడు, గుంటి గ్రామం

### ఈ భూమినే నమ్ముకుని జీవిస్తున్నాం



మా తాత తండ్రుల నుంచి ఈ భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటున్నాం. ఇన్నేళ్ల తరువాత ఎవరో వచ్చి ఈ భూములు మీవి కావని అంటున్నారు. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వమే మాకు న్యాయం చేయాలి.

- వంతాల చిన్నాలమ్మ, కొత్తవీధి

### ఈ భూమి తప్ప మరో ఆధారం లేదు

మా చిన్నతనం నుంచి ఈ భూమిలోనే బతికాం. ఈ భూమిలోనే తిండిగింజలు పండించుకుని జీవిస్తున్నాం. మాకు ఇది తప్ప మరో ఆధారం లేదు. ఇప్పుడు ఎవరెవరో వచ్చి భూములు విడిచివెళ్లాలని బెదిరిస్తున్నారు. మాకు న్యాయం చేయాలి.

- వంతాల కుమారి, కొత్తవీధి

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI MAIN), Page: 3
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

## గంజాయితో ముగ్గురి అరెస్టు

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్‌లోని పార్సిల్ సర్వీస్ ద్వారా గంజాయి రవాణా చేయడానికి ప్రయత్నించిన ముగ్గుర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 140 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గాజువాక ఎస్ఐ కొల్లి సతీష్ తెలిపిన వివరాలివీ.. శనివారం ఆటోనగర్ డి– బ్లాక్‌లోని సేఫ్ ఎక్స్‌ప్రెస్ పార్సిల్ కార్యాలయానికి గంజాయి ప్యాకెట్లు తీసుకువచ్చారు. ముందుగా అందిన సమాచారం మేరకు దాడి చేసి అరుణ్ కుమార్, గోపాల్, బిచ్చూ రాయ్‌లను అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు బిహార్‌కు చెందిన వారు కాగా, ఒకరు అల్లూరి జిల్లా అనంతగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తి. అనంతగిరి తదితర ప్రాంతాల నుంచి గంజాయి సేకరించి కొరియర్ సర్వీసు ద్వారా ఢిల్లీకి పార్సిల్ చేసేందుకు ఆటోనగర్‌కు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు.

Date: 03/04/2023, Edition: Visakhapatnam (Visakhapatnam District), Page: 8

ఈనాడు
epaper.eenadu.net

## మద్యం మత్తులో కండక్టర్‌పై కానిస్టేబుల్ దాడి

విశాఖపట్నం(డాబాగార్డెన్స్), న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఉన్న ఎ.ఆర్.కానిస్టేబుల్ ఆర్టీసీ కండక్టర్‌పై దాడి చేశాడు. దీనికి సంబంధించి విశాఖ రెండో పట్టణ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి పాడేరు నుంచి విశాఖ ఆర్టీసీ కాంప్లెక్సుకు ఆర్టీసీ బస్సు బయలు దేరింది. వోడపరంలో ఎ.ఆర్. కానిస్టేబుల్ అప్పలనాయుడు బస్సు ఎక్కాడు. రాత్రి 10.30 గంటలకు బస్సు విశాఖ ఆర్టీసీ కాంప్లెక్సుకు చేరుకొంది. ప్రయాణికులందరూ దిగిపోయారు. మద్యం మత్తులో ఉన్న అప్పలనాయుడు నిద్రలో ఉన్నాడు. కండక్టర్ రొతు మురళీకృష్ణ ఆయన్ను నిద్రలేపి బస్సు దిగాలని కోరారు. దీంతో కోపోద్రిక్తుడైన అప్పలనాయుడు కండక్టర్ ముఖంపై దాడి చేశాడు. ఈ మేరకు కండక్టర్ రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Date : 03/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )

# Vij more than a transit location for drug mafia as 1 held while delivery

TIMES NEWS NETWORK

**Vijayawada**: Days after city police commissioner Kanti Rana Tata's denial of drugs usage in Vijayawada, police arrested a person from Patamata Lanka area who was in possession of one kg of MDMA (Methylene Dioxy Methamphetamine). Sources said the persons involved in an earlier case in which MDMA was caught while being taken to Kakinada were responsible for the latest delivery of contraband to an engineering graduate.

City police arrested a person at Pundit Nehru Bus Station (PNBS) about twenty days ago when he was waiting for a bus to Kakinada.

**Sources say the network is being operated by some engineering graduates**

They seized about 50gm of MDMA from him. Later, the police arrested three more persons involved in the network. Kanti Rana had then said that the contraband was being taken to Kakinada and Vijayawada was only a transit location.

On the intervening night of Friday and Saturday, Patamata police along with commissioner's taskforce sleuths caught an RTC driver in Auto Nagar depot when he was delivering a bag containing clothes to a person from Patamata Lanka. Upon verification, the police found one kg of MDMA concealed in waist band of a trouser. Police were tight-lipped over the seizure of drugs and did not reveal any information.

Sources said an unknown person approached the driver at Kempegouda bus station in Bengaluru. He asked to take the clothes bag of his friend who will collect the same at Auto Nagar in Vijayawada. Upon reaching Vijayawada, the driver called on the number given by the person in Bengaluru. A person from Patamata Lanka area came to collect the bag and the same moment, police took both of them into custody.

epaper.eenadu.net

# బాధితులైన భాజపా శ్రేణులపై కఠిన సెక్షన్లు

- దాడి చేసిన వైకాపావారిపై తేలికపాటి సెక్షన్లు
- సత్యకుమార్ వాహన శ్రేణిపై దాడి ఘటనలో పోలీసుల తీరు

**ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-గుంటూరు లీగల్:** దాడికి పాల్పడిందేమో వైకాపా నాయకులు, కార్యకర్తలు.. బాధితులేమో భాజపా శ్రేణులు. కానీ గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు మాత్రం బాధితులపై తీవ్ర సెక్షన్ల కింద, దాడి చేసిన వైకాపావారిపై తేలికపాటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అమరావతి రైతుల ఉద్యమానికి సంఘీభావం ప్రకటించి తిరిగి వస్తున్న భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహన శ్రేణిపై రెండు రోజుల కిందట వైకాపా నాయకులు రాళ్లు, కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. సత్యకుమార్ పీఏ కోటయ్య యాదవ్, దళిత నాయకుడు పఠాతల సురేష్‌తోపాటు మరికొందరు భాజపా కార్యకర్తలకు ఈ దాడిలో గాయాలయ్యాయి. వాహనాలు ధ్వంసమయ్యాయి. అయితే వైకాపా సానుభూతిపరుడు బేతపూడి రాజేంద్రకుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భాజపా శ్రేణులపై కేసు నమోదు చేశారు. మరణానికి దారితీసేలా, తీవ్ర గాయాలు కలిగించేలా భయోత్పాతం సృష్టించారని.. నేర పూరిత బెదిరింపులకు పాల్పడ్డారని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, నేర సంఘటనలకు కారణమవుతుందని తెలిసీ ఆవతలి వారిని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే అవమానించారని, అసభ్యకరంగా నినాదాలు చేశారంటూ ఐపీసీ 504, 505(2), 506, 294 సెక్షన్ల కింద భాజపావారిపై కేసు నమోదు చేశారు.

- వైకాపా శ్రేణుల దాడిలో గాయపడ్డ భాజపా దళిత నాయకుడు పఠాతల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వైకాపా నాయకులపై తేలికపాటి సెక్షన్ల కింద కేసు నమోదైంది. బహిరంగ ప్రదేశంలో అసభ్యకరంగా నినాదాలు చేశారని, దాడికి పాల్పడ్డారంటూ ఐపీసీ 323, 294, 427 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు పెట్టారు. పోలీసుల ఏకపక్ష వైఖరికి ఇది నిదర్శనమని భాజపా నాయకులు పేర్కొంటున్నారు.

# దాడికి పాల్పడిన వారిపైనా.. దాడికి గురైన వారిపైనా ఒకే కేసు

- ఫిర్యాదుదారునే నిందితుణ్ని చేసేశారు
- పుట్టపర్తిలో తెదేపా శ్రేణులపై వైకాపా నాయకుల దాడి ఘటన

**ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-పుట్టపర్తి:** దాడి చేసిన వారిపై పోలీసులు కేసు పెట్టడం సాధారణం. కానీ ఏపీ పోలీసుల తీరే వేరు. దాడికి పాల్పడ్డ వైకాపా నాయకులపైనా, దాడికి గురై గాయాలపాలైన తెదేపా నాయకులపైనా ఒకే సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అంతటితో ఆగలేదు.. తెదేపా శ్రేణులే పోలీసు వాహనంపై దాడికి పాల్పడ్డాయంటూ వారిపై మరో కేసు పెట్టారు. రెండురోజుల కిందట శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వైకాపా కార్యకర్తలు తెదేపా శ్రేణులపై దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో తెదేపా నాయకుడు, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి వాహనాన్ని వైకాపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. తెదేపా శ్రేణులపైకి రాళ్లు విసిరి రణరంగం సృష్టించారు. దీనిపై తెదేపా నాయకుడు ఎస్. రామాంజనేయులు ఫిర్యాదు ఇవ్వగా.. దాని ఆధారంగా వైకాపా నాయకులపై కేసు నమోదు చేయాల్సిన పోలీసులు వారితో పాటు బాధితుడైన ఫిర్యాదుదారు, దాడికి గురైన ఇతర తెదేపా నాయకుల్ని కూడా ఈ కేసులో నిందితులుగా చేర్చేశారు. అల్లర్లకు పాల్పడ్డారని, మారణాయుధాలతో ప్రదర్శన చేశారని, చట్టవిరుద్ధంగా గుమికూడారని, ప్రభుత్వోద్యోగి ఆదేశాలు ఉల్లంఘించారని, బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొంటూ ఐపీసీ 147, 148, 149, 188, 506 తదితర సెక్షన్ల కింద ఇరువర్గాలపైన ఒకే కేసు కట్టారు. తెదేపా నాయకుడు, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డితో పాటు ఇతర నాయకులు బొగ్గుపల్లి మోపూరి సురేష్, ఒలిపి శీను, రామాంజనేయులు, అంబులెన్స్ రమేష్, అడపాల రామకృష్ణ సహా తొమ్మిది మందిని నిందితులుగా పేర్కొన్నారు. వైకాపాకు సంబంధించి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సహా బీడుపల్లి రంగారెడ్డి, నారాయణరెడ్డి, మాధవరెడ్డి, రమణారెడ్డి, సాయినగర్ సాయి తదితర తొమ్మిది మంది నాయకుల్ని నిందితులుగా పేర్కొన్నారు. అయితే దాడి చేసిన వారిని కాపాడేందుకు, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండేందుకే.. బాధితులమైన తమ పార్టీ వారిని కూడా ఈ కేసులో నిందితులుగా చేర్చారని తెదేపా నాయకులు ఆరోపిస్తున్నారు.

## రెచ్చగొట్టి.. దాడి చేసి

పుట్టపర్తి అభివృద్ధి అంశంపై చర్చకు తెదేపా, వైకాపా నాయకులు పరస్పరం సవాళ్లు విసురుకోవడంతో పోలీసు చట్టం సెక్షన్-30 ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయంటూ శనివారం ఉదయం తొలుత పోలీసులు తెదేపా, వైకాపా నాయకుల్ని గృహనిర్బంధం చేశారు. తర్వాత వైకాపా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని మాత్రం వదిలేశారు. ఆయనే కార్యకర్తలతో కలిసి తెదేపా కార్యాలయం వైపు వెళ్లి దాడి చేయించారు. తెదేపా శ్రేణులు ప్రతిఘటించేందుకు యత్నించాయి. అలాంటిది తొలుత నిబంధనలు ఉల్లంఘించి, తెదేపా శ్రేణులపై దాడి చేసిన వారిపై సీరియస్ కేసులు పెట్టరా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

## పోలీసు వాహనంపై దాడి చేశారని

తెదేపా నాయకుడు పల్లె రఘునాథరెడ్డిని పోలీసులు తెదేపా కార్యాలయం వద్ద నుంచి బలవంతంగా తరలిస్తుండగా.. ఆ వాహనాన్ని తెదేపా శ్రేణులు అడ్డుకున్నాయి. వారిపై పోలీసులు లాఠీ ఛార్జీ చేయడంతో పలువురికి గాయాలయ్యాయి. అయితే తెదేపా శ్రేణులు పోలీసు వాహనంపై దాడి చేశారంటూ నల్లమడ ఎస్‌ఐ డ్రైవరు చాంద్‌బాషా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పల్లె రఘునాథరెడ్డి సహా మొత్తం తొమ్మిది మంది తెదేపా నాయకులపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఆస్తుల ధ్వంసం, ప్రభుత్వోద్యోగి ఆదేశాల ఉల్లంఘన తదితర అభియోగాల మీద ఐపీసీ 143, 188, 427 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ABN ఆంధ్రజ్యోతి

# మా జిల్లా ఎస్పీ ఎవరో..?

- డీఐజీగా ఎవరొస్తున్నారు.. సీపీని మారుస్తారా..?
- ఐపీఎస్‌ల బదిలీలపై పోలీసు శాఖలో చర్చ
- విశాఖ, విజయవాడ కమిషనర్లు సహా పలు జిల్లాల్లో ఎస్పీలకు స్థానచలనం?
- రేపో మాపో ఉత్తర్వులు జారీ

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో ఒకట్రెండు రోజుల్లోనే పెద్దఎత్తున ఐపీఎస్‌ల బదిలీలు జరుగనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన కసరత్తు ఉన్నత స్థాయిలో పూర్తయిపోయినట్లు పోలీసు వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. జిల్లా ఎస్పీల నుంచి ఐజీల వరకూ పలువురి పోస్టింగులు ఒకట్రెండు రోజుల్లో మారబోతున్నట్లు చర్చ జరుగుతోంది. తమ జిల్లా ఎస్పీగా ఎవరొస్తున్నారని క్షేత్ర స్థాయి పోలీసుల్లో ఆత్రుత కనిపిస్తుండగా.. ఫలానా జిల్లాకు ఎవరెవరు ప్రయత్నిస్తున్నారా అని ఐపీఎస్ అధికారులు ఆరా తీస్తున్నారు. గత వారం రోజులుగా ప్రతి పోలీసు నోటా బదిలీల మాటే తప్ప మరొకటి వినిపించడం లేదు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. గుంటూరు ఐజీ త్రివిక్రమ్ వర్మ, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, విజయవాడ సీపీ కాంతి రాణా టాటా బదిలీ అవుతున్నట్లు తెలుస్తోంది. రెండున్నరేళ్లకు పైగా గుంటూరు రేంజ్ ఐజీగా ఉన్న వర్మ మరో కీలక పోస్టులోకి వెళ్తారని ప్రచారం జరుగుతోంది. విశాఖపట్నంలో గత అక్టోబరులో పవన్ కల్యాణ్ విషయంలో సరిగా వ్యవహరించలేదన్న కారణంతో అప్పుడే సీపీ శ్రీకాంత్‌ను బదిలీ చేసి ఆయన స్థానంలో విజయవాడ కమిషనర్ కాంతి రాణా టాటాను ఆయన స్థానంలో నియమిస్తారని తెలుస్తోంది. ఈయనకు రాయలసీమకు చెందిన అమాత్యుడితోపాటు విశాఖపట్నంలో చక్రం తిప్పుతున్న మరో ప్రముఖుడి ఆశీర్వాదం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గుంటూరు రేంజ్ డీఐజీగా అవినీతి నిరోధక శాఖ డీఐజీ అశోక్ కుమార్ లేదా డీజీపీ కార్యాలయంలో ఉన్న అమ్మిరెడ్డిల్లో ఒకరిని నియమించవచ్చని అంటున్నారు. ఏలూరు రేంజ్ డీఐజీ పాలరాజు ఇటీవలే ఐజీగా పదోన్నతి పొందడంతో ఆయన బదిలీ ఖాయంగా కనిపిస్తోంది. ఏలూరు రేంజ్ కోసం ఓ మహిళా అధికారి ప్రయత్నిస్తుండగా సొంత ప్రాంతమనే అడ్డంకి ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆ స్థానం కోసం గతంలో కృష్ణా జిల్లా ఎస్పీగా పనిచేసి కేంద్ర సర్వీసులకు వెళ్లి డీఐజీగా పదోన్నతి పొంది తిరిగొచ్చిన అధికారి ఒకరు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే అక్కడ ఎస్సీ అధికారిని నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉండడంతో తనకు అనంతపురం ఇచ్చి అక్కడున్న డీఐజీ రవి ప్రకాశ్‌ను ఏలూరు రేంజ్‌కు బదిలీ చేయించేలా ఢిల్లీ నుంచి ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. ఆ అధికారి పిల్లలు అన్నమయ్య జిల్లాలోని ఒక పర్యాటక కేంద్రంలో చదువుకుంటున్నారు. అయితే అనంతపురం డీఐజీ సమర్థంగా పని చేస్తున్నారన్న నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి.

## భారీగా ఎస్పీల బదిలీలు!

జిల్లాల ఎస్పీల విషయానికొస్తే, శ్రీకాకుళం ఎస్పీ రాధికను మార్చి అక్కడ మరో యువ రెగ్యులర్ ఐపీఎస్‌ను నియమించనున్నట్లు సమాచారం. విజయనగరం ఎస్పీ దీపికా ఎం పాటిల్‌ను మరో జిల్లాకు మార్చి అక్కడ గ్రూప్-1 నుంచి వచ్చి ఇటీవలే ఐపీఎస్‌గా పదోన్నతి సాధించిన అధికారిని నియమించే అవకాశముంది. ఉత్తరాంధ్రలో పవన్ కల్యాణ్ సామాజిక వర్గానికి చెందిన మరో ఎస్పీని బదిలీ చేసి లూప్‌లైన్‌కు పంపుతారని తెలుస్తోంది. అనకాపల్లి ఎస్పీని మార్చే అవకాశం లేదంటున్నారు. కాకినాడ ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు ప్రకాశం జిల్లాకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకున్నారని, కడప జిల్లాకు చెందిన ఆయనకు అవకాశాలు మెండుగా ఉన్నాయని చెబుతున్నారు. ప్రకాశం ఎస్పీగా ఉన్న మల్లికా గార్గ్ విజయవాడ లేదా విశాఖపట్నంలో శాంతి భద్రతల విభాగం డీసీపీగా వెళ్లవచ్చని తెలుస్తోంది. కాకినాడ ఎస్పీగా మాధవ్‌రెడ్డి పేరు ఖరారైనట్లు చెబుతున్నారు. కోనసీమ ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డిని తూర్పు గోదావరి(రాజమండ్రి) ఎస్పీగా బదిలీ చేసి, అక్కడ మరో యువ ఐపీఎస్‌ను నియమించనున్నట్లు సమాచారం. పశ్చిమగోదావరి ఎస్పీ పదవీ విరమణ ఈ ఏడాదే కావడంతో ఆయన విజయనగరం పీటీసీకి వెళ్తారని తెలుస్తోంది. పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని బాపట్లకు, అక్కడి ఎస్పీ వకుల్ జిందాల్‌ను లూప్‌లైనుకు పంపుతారనే ప్రచారం జరుగుతోంది. ఏలూరు ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, గుంటూరు ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ బదిలీ అవుతారని, ఇటీవల ఎస్పీ ర్యాంకు పొందిన ఐపీఎస్ అధికారులను వారి స్థానంలో నియమిస్తారని పోలీసు వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నెల్లూరు ఎస్పీ విజయారావును బదిలీ చేసి అనంతపురం ఎస్పీ ఫక్కీరప్పను అక్కడ నియమించడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. కడప ఎస్పీగా అన్బురాజన్ సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నందున ఆయన్ను సత్యసాయి లేదా అనంతపురం పంపి.. కడప ఎస్పీగా సిద్ధార్థ్ కౌశల్ లేదా కర్నూలు సెబ్ అధికారిని నియమిస్తారని సమాచారం. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఎస్పీలను మార్చే అవకాశం లేదని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, నిఘా చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, ప్రభుత్వానికి కీలకమైన మరో డీఐజీ చర్చించి తుదిరూపు తీసుకొచ్చిన ఈ జాబితాలో కొన్ని మార్పు చేర్పులను సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మరో కీలక సన్నిహితుడు సూచించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రికి ఢిల్లీ, కర్ణాటక ప్రభుత్వ పెద్దల నుంచి కూడా సిఫారసులు వచ్చినట్లు తెలిసింది. దీంతో నాలుగైదు మార్పులు చేసి ఈ వారంలోనే బదిలీల జీవో విడుదల చేస్తారని అంటున్నారు.

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI MAIN), Page: 12
Source : https://epaper.andhrajyothy.com

# CAT asked to dispose of cases pending for over 10 years

**As many as 80,545 cases are pending in different benches of the tribunal as on December 31, 2022**

**New Delhi:** Citing 1,350 cases pending disposal for more than 10 years, a Parliamentary committee has asked the Central Administrative Tribunal (CAT) to decide them on a priority basis, specifically the ones related to pensions and senior citizens.

The tribunal adjudicates service matters of central government employees.

As many as 80,545 cases are pending in different benches of the tribunal as on December 31, 2022.

Of these, 16,661 cases are pending for zero to one year, 46,534 for one to five years, 16,000 for five to 10 years and 1,350 for more than 10 years, the Department-related Parliamentary Standing Committee on Personnel, Public Grievances, Law and Justice said in its report.

The panel said according to the Central Administrative Tribunal (Procedure) Rules, 1987, every application should be heard and decided as far as possible, within six months from the date of its registration.

"However, the Committee notes that there are about 1,350 cases pending for over ten years. The Committee also learnt that there are approximately 3,716 cases related to pension pending in the tribunal. The Committee recommends that CAT should dispose of cases related to pensions, matters related to senior citizens and cases which are more than 10 years old on priority basis and conduct special drives, if need be," the report said.

The Committee noted the mounting pendency of cases in CAT and it felt that one of the major reasons for the delay is the non-availability of sufficient number of members. PTI

# Remain cautious and wear mask, focus should be on clinical cases, say experts

**New Delhi:** As Delhi witnesses a sudden spurt in Covid cases, experts have stressed that there is no need to panic over the absolute numbers and the focus should be on protecting the vulnerable population, especially those who are immunocompromised or have comorbidities. They have also advised people to remain cautious by masking up and avoiding public gatherings.

Delhi recorded 416 fresh Covid cases on Saturday, the highest in over seven months, with a positivity rate of 14.37 per cent, according to data shared by the city health department. While the government did not issue a bulletin on Friday, the numbers on Thursday stood at 295 while the positivity rate was at 12.48 per cent.

## India records 3,824 Covid cases, biggest single-day rise in six months

**New Delhi:** India on Sunday recorded a single-day jump of 3,824 Covid-19 infections, the biggest in 184 days, while the number of active cases increased to 18,389, according to Union health ministry data. With the fresh infections, India's Covid-19 tally rose to 4.47 crore (4,47,22,605). The death toll climbed to 5,30,881 with five deaths, the data updated at 8 am stated. One death each was reported from Delhi, Haryana, Kerala and Rajasthan in a span of 24 hours and one was reconciled by Kerala. PTI

Dr Chandrakant Lahariya, an epidemiologist and public health specialist, told PTI, "There is a clear dissociation between infection and disease. It means that people are testing positive but they do not have symptoms. There is increased testing for flu so there is targeted testing and hence an increase in cases.

"Since there is a surge, patients admitted (for other ailments) are being tested and they are turning out to be Covid positive."

He explained that since the variant XBB.1.6 has a "growth advantage", so there is an increase in cases.

However, he stressed that at this juncture, there is no point in just tracking absolute numbers.

"Our focus should be on looking for clinical cases rather than laboratory-tested cases. For India, there is a 30-fold increase in cases but the daily deaths have not increased in that proportion. We should not worry about the actual number of cases but clinical outcomes.

"It is time we should focus on an integrated approach of clinical, epidemiological and genomic one. All three should be reviewed together to reach a conclusion," he said.

Following a review meeting on Friday, Delhi Chief Minister Arvind Kejriwal said that only three deaths have been reported over the last four-five days. In all three patients, co-morbidities were "very severe" and it has been assessed that the fatality was due to co-morbidities and perhaps Covid was "incidental", but one can't say that. PTI

# 1930 helpline stands between online fraudsters and gullible customers: ₹306 cr. saved since 2021

Vijaita Singh
Aroon Deep
NEW DELHI



**High stakes:** The helpline is integrated with the State police control rooms.

Ravinder Malhotra, 55, a Gurgaon-based government employee working in Delhi, got an SMS last November, saying he had an electricity bill of ₹12 due to be paid. His son Ayush, 22, told *The Hindu* that though he usually pays the power bills from Pune, Mr. Malhotra decided to pay the amount. On the landing page link in the SMS, there was a phone number for guidance.

"He called them and they asked him to download an app," Mr. Ayush said. The SMS was from a scammer, and the app allowed them to remotely control Mr. Malhotra's phone. As the ₹12 transaction kept supposedly failing, Mr. Malhotra received other one-time passwords from his bank, all of which the scammer was able to see. Within minutes, he had lost ₹3,28,000 from two bank accounts.

Even as the police in Delhi and Haryana disagreed on the jurisdiction, Mr. Ayush said the payment gateway used by the scammer froze a large part of the money that was siphoned off Mr. Malhotra's account after he made a call to 1930. Mr. Malhotra was able to recover over half of what was stolen.

Mr. Malhotra is among 1.33 lakh people across the country who were able to get stolen money back after reporting the fraud on the toll-free helpline number 1930.

**Integrated helpline**

The helpline, launched in 2021 by the Union Home Ministry to help victims of financial fraud, is integrated with State police control rooms.

The extent of the financial fraud can be gauged from the fact that during 2021 when the helpline was launched, ₹51 crore was blocked by banks on the request of the police and agencies across the country, but the total amount saved since the launch has risen to ₹306 crore. In Assam, for example, over 10,000 complaints were received over the past 21 months, involving fraudulent transactions worth ₹41 crore. "In around 2,800 cases, we were able to freeze ₹7.1 crore of the money cheated from people, one of the highest recovery rates among other States," Director-General of Police G.P. Singh told *The Hindu*.

If the affected person makes a call within the golden hour (that can range from immediately to 24 hours), the possibility of getting back the money increases. Home Minister Amit Shah said on March 28 that 250 financial institutions and wallets had been linked to 1930, helping recover the money faster.

CONTINUED ON
» PAGE 10

## '1930' stands between fraudsters, customers

It usually takes up to 10 days for the money to be returned to victims' accounts. "Some frauds are of very low value, people do not want to register FIRs. We cannot force them. Some complaints cannot be converted to FIRs. But this helps in curbing such crimes because the *modus operandi* is analysed, the loopholes that were exploited to commit the crime are further plugged," the Minister said.

The Home Minister was speaking after he reviewed the working of the Indian Cyber Crime Coordination Centre (I4C) on Jai Singh Road in Delhi. One of the key components of I4C is the 1930 helpline and the portal – cybercrime.gov.in. – where people irrespective of jurisdiction can register complaints. While 1930 is specifically meant for financial frauds, the portal can be used to register cases of sexual harassment and crimes against children too.

The Ministry aims to make the I4C a one-stop solution for everything related to cybercrimes. The I4C had been allotted ₹94 crore in the 2023-24 Budget. However, there are still teething problems. "The people involved in such scams have multiple bank accounts. After cheating a person, they transfer the amount to other accounts. Talks are on with the National Payments Corporation of India (NPCI) to automate the tickets, presently it is done manually," said the official.

On the Twitter page of @cyberdost, the official page of the crime portal, several users have been complaining that the 1930 helpline does not connect or no action is taken after a complaint is lodged.

ABN ఆంధ్రజ్యోతి

# నంద్యాల జిల్లాలో భారీ చోరీ

**» 80 తులాల బంగారం, రూ.14 లక్షల నగదు అపహరణ**

అవుకు, ఏప్రిల్ 2: నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురం గ్రామంలోని నాపరాతి పరిశ్రమ యజమాని మల్లు వెంకటేశ్వర్ రెడ్డి ఇంట్లో చోరీ జరిగింది. 80 తులాల బంగారం, రూ.14 లక్షల నగదు దొంగలు అపహరించారు. వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి తిరుపతి వెళ్లారు. అయితే ఆదివారం ఉదయం తలుపులు తెరిచి ఉండడంతో కార్మికులు ఈ విషయాన్ని యజమానికి చెప్పారు. ఇంటికి చేరుకున్న వెంటనే వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబసభ్యులు పరిశీలించగా, బీరువాను ధ్వంసం చేసి బంగారం, నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు తెలిపారు. బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు, ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఇంటిని పరిసరాలను పరిశీలించారు. కొంత మంది అనుమానితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



బీరువాను పరిశీలిస్తున్న ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి

Date: 03/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI MAIN), Page: 3
Source : https://epaper.andhrajyothy.com

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు



అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 1 పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి జూదం, నాటు సారా తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా కోటవురట్ల మండలం, నీలిగుంట గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి, 4గురు నిందితులను అరెస్టు చేసి రూ.1,050 నగదును కోటవురట్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చీడికాడ మండలం, చీడికాడ గ్రామ సమీపంలో గుండాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి, ఒక నిందితుడిని అరెస్టు చేసి, రూ.730 నగదును స్వాధీనం చేసుకున్నారు. పాయకరావుపేట క్రైమ్ నెం.346/2022 గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న కామ దేవుళ్ళ నారాయణ, వ్రజం,డైమండ్, 37సం., శాంతినగర్, పాయకరావుపేటలో వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి 4 కేసులు నమోదు చేసి, 4గురిని అదుపులోనికి తీసుకొని, 11 లీటర్ల నాటుసారా, 1.5 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసులు బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద గస్తీ నిర్వహిస్తూ, చోరీలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 61 మంది పై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 29 మంది పై కేసులు నమోదు చేశారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 64 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 865 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,81,785/ లను విధించారు. ప్రజలకు దిశా ఎస్ ఓ ఎస్ యాప్ పట్ల అవగాహన కల్పించి, 10 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,09,984 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,712 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి, నేరాలు నివారించేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించడం మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తున్నారు.

epaperpenpower.in
02 Apr 2023 - Page 6



శుభోదయం